సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17 వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 02, సెప్టెంబర్ 2024 పేజీలు - 8

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



*నల్గొండ జిల్లా బ్యూరో*

రాష్ట్ర ఆర్ అండ్ బి యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన మంత్రి, రెడ్ అలెర్ట్ జారీ చేసిన 11 జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెగిపోయేందుకు అవకాశం ఉన్న చెరువులు, కుంటలకు తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నిరంతరం అధికారులతో టెలిఫోన్‌లో మాట్లాడుతూ చేపట్టాల్సిన సహాయ చర్యలపై సూచనలు చేశారు. ఎక్కడ ఏ చిన్న ఇబ్బంది జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు అందుబాటులో జిల్లాల వారీగా టోల్‌ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు ఏ అవసరం ఉన్నా కాల్ చేయాలని సూచించారు. నల్గొండ ప్రజలకు ఏదైనా తక్షణ సహాయం అవసరం ఉంటే 18004 251442 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలని మంత్రి కోమటిరెడ్డి వె ంటక్‌రెడ్డి ప్రజలకు సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు ప్రాణహాని, ఆస్తి నష్టం జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండి పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉందని, ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా కల్పించారు.

భారీ వర్షాల కారణంగా ప్రజలు, అన్ని

## మండలాల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

8లో

# జిల్లా యంత్రాంగాలు అప్రమత్తంగా ఉండాలి

## రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

## పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి






*ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో*

భారీ వర్షాలపై ఆదివారం రాష్ట్ర రెవిన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి, డిజిపి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు డిప్యూటి సీఎం ఖ మ్మం నుండి హాజరయ్యారు. శనివారం, ఆదివారం కురిసిన భారీ వర్షాల కు ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా జిల్లా యంత్రాంగాలు తీసుకున్న చర్యల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే విధంగా రానున్న రెండు రోజులు పనిచేయాలని కోరారు. రెవిన్యూ పోలీస్‌తో పాటు, ఇతర శాఖల సమన్వయంతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని చెప్పారు. రాష్ట్ర రెవిన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొం గులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో రెవిన్యూ పోలీస్ యంత్రాంగాలు అప్రమత్తంగా ఉండాలని ప్రాణ నష్టం జరగకుండా చూడాలని, అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతి కుమారి మాట్లాడుతూ వర్షాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికాకుండా చూడాలని, నష్టం తక్కువగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌లు నార్కట్‌పల్లి మండల తహసిల్దార్ కార్యాలయం నుండి హాజరయ్యారు.

# వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకూడదు

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



*ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో*

భారీ వర్షాలపై ఆదివారం ఆయన జిల్లా మండల స్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స నిర్వహించారు. వర్షాల వల్ల రహదారులపై నీరు ప్రవహిస్తున్న చోట రవాణా పునరుద్ధరణ చేయాలని, అలాగే విద్యుత్, తాగునీటిక ఇబ్బందులు ఏర్పడినచోట తగు చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, లోతట్టు ప్రాంతాలలో నీరు నిలిచినట్లయితే వెంటనే నీటిని బయటకు పంపించాలని ఆదేశించారు. వర్షాల కారణంగా ఎలాంటి, ఆస్తి, ప్రాణ నష్టం జరగకూడద న్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుండి బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు. శనివారం కేతేపల్లి మండలంలో 16.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిందని, కొన్ని మండలాలలో 150, 140 మిల్లీమీటర్ల వర్షం నమోదయిందని జిల్లా వ్యాప్తంగా సరాసరిగా 10 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు కలెక్టర్ తెలిపారు. ఎంపిడివోలు, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ కమీషనర్లు వారి వారి ప్రాంతాలలో తిరిగి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, ఎక్కడ నీరు నిల్వ ఉండవద్దని డ్రైన్లు, రోడ్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని ఆదేశించారు. గ్రామాలలో మట్టిమిద్దెలు పడిపోయే అవకాశం ఉన్నందున అలాంటి వాటిని గుర్తించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు మిగతా 2లో

# సాగర్ 26 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల





హాలియా, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ జలాశయానికి రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. ఎగువ ప్రాంతంలోని ఆల్మట్టి, జూరాల, శ్రీశైలం ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో నిండుకుండలా తలపిస్తుండడంతో అక్కడి ప్రాజెక్టు అన్ని గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో సాగర్ జలాశయా నికి భారీ ఎత్తున వరద నీరు వచ్చి చేరుతుంది. సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 590.00 అడుగులు కాగా ప్రస్తుతం 588.90 అడుగులకు చేరింది. దీనితో సాగర్ డ్యామ్ అధికారులు అప్రమత్తమై సాగర్ 26 క్రస్టుగేట్లు 14 గేట్లు 10 అడుగులమేర,12 గేట్లు 15 అడుగుల మేర ఎత్తి 5,00,000 క్యూసె క్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రాంత రైతులను, ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. సాగర్ దిగువ ప్రాంతంలోని మత్స్యకారు లు చేపల వేటకు వెళ్లకూ డదని రెవెన్యూశాఖ అధికారులు ఆదేశాలు జారీచేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు ఎప్పటికప్పుడు పరిస్థితు లకు అనుగుంగా భద్రత చర్యలు చేపడుతూ స్థానిక అధికారులను 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. అప్రమత్తంగాఉండాలని తెలిపారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బందిఉన్న 100కు సమాచారం ఇవ్వాలని జిల్లాఎస్పీ వెల్లడించారు.

# తెలంగాణ స్టేట్ ఇన్నోవేటివ్ ఫార్మర్ అవార్డు అందుకున్న కల్యాణి మమతలు



వివరాలు 2లో

# విరిగిన చెట్టును తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆదివారం రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు యాదగిరిగుట్టలో వున్నటువంటి గర్ల్స్ హాస్టల్లో రెండు చెట్లు విరగి టాయిలెట్స్ పై పడడంతో హాస్టల్ వార్డెన్ సోనీ చైర్మన్ కి ఫోన్ చేయడంతో ఉటా ఉటీన అక్కడికి వెళ్లి అక్కడ ఉన్న సమస్యను గమనించి హాస్టల్ లో ఉన్న అమ్మాయిలఅందరిని భయపడకూడదు అని వారికి ధైర్యం చెప్పి ఆ యొక్క కూలిన చెట్లని మున్సిపల్ సిబ్బంది మరియు కట్టే కోసే వ్యక్తులతో మరియు ఎలక్ట్రికల్ లైన్ మెన్స్ వారి అసిస్టెంట్స్ సహకారంతో ఆ రెండు చెట్లని తొలగించిన యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్పర్సన్ ఎరుకల సుధా హేమెంధర్ గౌడ్ గారికి ధన్యవాదాలు తెలిపిన హాస్టల్ వార్డెన్ గారు మరియు హాస్టల్ లో చదువుకుంటున్న విద్యార్థినిలు. మరియు మూడో వార్డు రిజిస్ట్రేషన్ ఆఫీస్ వెనకాల నుండి %ంఏ% కాలనీ నుండి వంగపల్లి చెర్వులోకి పారుతున్న వరద కాలువ ఉధృతిని కూడా పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ అదేవిధంగా గంగసానిపల్లి నుండి వచ్చే వరదకాలువ ద్వారా గుట్ట నల్లచెరువులోకి వచ్చే ఫిడర్ ఛానెల్ ను పరిశీలించిన యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్పర్సన్ ఎరుకల సుధా హేమెంధర్ గౌడ్ గారు ఈ కార్యక్రమంలో మూడో వార్డు కౌన్సిలర్ బూడిద సురేందర్ గారు మరియు ఆరో వార్డు కౌన్సిలర్ బిట్టు సరోజ హరీష్ గారు హాస్టల్ వార్డెన్ సోనీ గారు పాల్గొన్నారు.ఇటీవల కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని పట్టణ ప్రజలంతా కూడా జాగ్రత్తగా ఉండాలని కరెంటు ఇనుపస్తంభాలు మరియు నీరు ఎక్కువగా నిలిచిన కుంటల దగ్గర చెరువుల దగ్గర కాలువల దగ్గరికి వెళ్లకూడదని తెలియజేస్తున్నారు.

# పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మెట్ల దారి వద్ద జన సైనికుల పూజలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 2న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినం పురస్కరించుకొని ఒక రోజు ముందుగా 100 మంది వరంగల్ జిల్లా జనసైనికులు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి గిరి ప్రదక్షణలో పాల్గోని మరియు స్వామి వారి ఆశిస్సులు పవన్ కళ్యాణ్‌కి ఉండాలని యాదగిరిగుట్టలో పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో యాదాద్రి జనసేన భువనగిరి జిల్లా నాయకులు మామిడాల రమేష్ వీరికి స్వాగతం తెలుపుతూ రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా జనసేన పార్టీ బలోపేతం కృషి చేస్తామని మాట్లాడారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక జనసేన కార్యకర్తలు శంకర్, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకూడదు

*(మొదటిపేజీ తరువాయి)*

తరలించాలన్నారు. ఆర్ అండ్ బి, పంచాయతీ అధికారులు ఎప్పటికప్పుడు రహదారులను గమనిస్తూ ఓవర్ ఫ్లో అయ్యి ప్రవహించే కాజు వేలు, కల్వర్టుల దగ్గర ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని, ప్రజలు వాటిని దాటే సాహసం చేయకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి వారిని అక్కడే నిలవరించాలన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల జిల్లాలోని రహదారులపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగు చ ర్యలు తీసుకుంటామని, అంతేకాక సహాయక, పునరావాస చర్యల్లో పోలీసు యంత్రాంగం సహకారం ఉంటుందని తెలిపారు. అదనపు కలెక్టర్లు టి.పూర్ణచంద్ర, జె. శ్రీనివాస్, పిఆర్, ఆర్ అండ్‌బి, ట్రాన్స్కో ఎస్ఈలు వ్యవసాయ వైద్య ఆరోగ్య, విద్య, పంచాయతీ, మున్సిపల్ శాఖల అధికారులు, ఆర్డీవోలు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడివోలు, తహశీల్దార్లు, మాట్లాడారు.

# నేడు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించిన కలెక్టర్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : లిభారీ నుండి అతి భారీ భారీ వర్షాలు కురుస్తున్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు రేపు 2వ తేదీ సోమవారం నాడు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే నేడొక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు విధిగా ఈ ఆదేశాలను పాటించాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంతో విద్యా సంస్థలకు ముందస్తుగానే సోమవారం సెలవు ప్రకటించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అతి భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలెవరూ అత్యవసర పనులు ఉంటేనే తప్ప బయటకి రావద్దని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం కారణంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిందని, దీనితో జిల్లా యంత్రాంగం పోలీస్, రెవిన్యూ, పంచాయతిరాజ్, మున్సిపల్, నీటిపారుదల శాఖ, విద్యుత్, ఆర్ అండ్ బి, వైద్య, ఆరోగ్య శాఖ వంటి కీలక అత్యవసర విభాగాలను అప్రమతం చేసి పరిస్థితులను జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర సమీక్ష జరుపుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా మండల స్థాయిలో తాసిల్దారుల నేతృత్వంలో అన్ని విభాగాలు భారీ వర్ష పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. రానున్న భారీ నుంచి అతి భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు సెలవు ప్రకటించడం జరిగిందని, రేపు జరగవలసిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచేయడం జరిగిందని తెలిపారు. ఎడతెరపిలేని వర్షాల కారణంగా మట్టి మిద్దెలు, ఇల్లు కూలే ప్రమాదం ఉన్నందున ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్ని వసతులు గల పునరావాస కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. విద్యుత్ స్థంబాలు, ట్రాన్ఫార్మర్స్, కూలే ప్రమాదం ఉన్న చెట్లకు దూరంగా ఉండాలిని, లోతట్టు ప్రాంతాల్లో ఉన్నవారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, ఎగువన భారీ వర్షాల కారణంగా హుస్సేన్ సాగర్, ఉస్మాన్ సాగర్ మరియు హిమాయత్ సాగర్ జలాశయాల గేట్లు ఎత్తి మరింత నీరు మూసి నది కిందికి వదిలే అవకాశం ఉందని, కాబట్టి మూసి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చేపల వేటకు ఎవరూ వెళ్లకూడదని కోరారు. వాగులు, వంకలు, మూసి నదిపై గల కాజువేలు, లో లెవెల్ బ్రిడ్జ్ లను ద్విచక్ర వాహనలతో గానీ, బస్సులో గాని దాటడం వంటివి చేయవద్దని, అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజలు నాలాలు, చెరువులు, లోతట్టు ప్రాంతాల చెంతకు వెళ్లవద్దని, వాహనదారులు, పాదచారులు రోడ్డుపై వెళ్ళేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, పిల్లలు, వృద్ధుల పట్ల జాగ్రత్తగా ఉంటూ అనవసరంగా వారిని బయటకు పంపించకూడదని అన్నారు. ఇంట్లోనే ఉండండి. జాగ్రత్తగా ఉండండి అని కోరారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే మండల స్థాయిలో స్థానిక తాసిల్దారుని, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08685 293312 వినియోగించాలని జిల్లా కలెక్టర్ అట్టి ప్రకటనలో కోరారు.

# పలు వాగుల వరద ఉధృతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆదివారం యాదగిరిగుట్ట మండలం చోళ్ళేరు వాగు, మోటకొండూరు మండలం భిక్కెరు వాగుల వరద ఉధృతిని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే పరిశీలించారు. భారీ వర్షాలు, వరదలను దృష్టిలో ఉంచుకొని వాగులపై రాకపోకలు నిషేధించాలని, 24 గంటలు పూర్తి నిఘాతో, బారికేడింగ్ బందోబస్తు పక్కగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.



# యాదగిరిగుట్ట ఆలయ సన్నిధిలో భక్తుల రద్దీ

## ఉదయం నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న ముసురు వర్షం

## వర్షంను సైతం లెక్క చేయకుండా స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఆదివారం స్వామి వారి ధర్మ దర్శనమునకు 2గంటలు, ప్రత్యేక ప్రవేశ దర్శనంకు 1గంట సమయం పడుతోంది.యాదాద్రి ఆలయ సన్నిధితో పాటు యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో నిన్నటి నుంచి ముసురు వర్షం వాతావరణంలో మార్పు కారణంగా యాదాద్రి క్షేత్రానికి భక్తులు కుటుంబ సభ్యులతో పిల్లాపాపలతో తరలి వచ్చారు. ఒకవైపు ముసురు వర్షం కురుస్తున్న ఇబ్బందిపడుతూ వర్షం లొనే స్వామి వారిని దర్శించుకొని మొక్కులుతీర్చుకున్నారు. ముసురు కారణంగా యాదాద్రిలోని ఆలయ పరిసరాలు, కళ్యాణకట్ట, వసతి గృహాల సముదాయం, యాదగిరిగుట్ట లో ప్రధాన రహదారి, కొండపైకి చేరుకుని ఘాట్ రోడ్డు చెంత, సత్యనారాయణ వ్రత మండపం,ప్రసాద కౌంటర్ క్యూలైన్లలో వర్షంను సైతం లెక్కచేయకుండా,భక్తుల రద్దీ కనిపించింది కొండ కింద వర్షం కురిసిన సమయంలో వాహనదారులకు రాకపోకలకు ఇబ్బందిగా మారాయి. యాదాద్రి ఆలయంలో ఉదయం సుప్రభాతంతో మొదలైన కైంకర్యాలు రాత్రి శయనోత్సవంతో ముగిసాయి. ఆదివారం వివిధ విభాగాల నుండి. 37,65,700 ఆదాయం సమకూరిందని అధికారులు తెలిపారు.

# తెలంగాణ స్టేట్ ఇన్నోవేటివ్ ఫార్మర్ అవార్డు అందుకున్న కల్యాణి మమతలు

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : మండలంలోని గడ్డిపల్లి అరబిందో కృషి విజ్ఞాన్ కేంద్రం గడ్డిపల్లిలో నారం సంస్థ వారి ఆర్థిక సహాయంతో చిరుధాన్యాలు విలువాదారిత ఉత్పత్తులు పై శిక్షణ పొందిన కల్మల్ చెర్వు గ్రామ మహిళలు ఎం.కల్యాణి, బి.మమతలకు హైదరాబాదులోని రాజేంద్రనగర్ నారం సంస్థలో జరిగిన 49వ ఫౌండేషన్ డే ఆఫ్ సందర్భంగ -నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చర్ రీసర్చ్ మేనేజ్మెంట్ 2023-24 తెలంగాణ స్టేట్ ఇన్నోవేటివ్ ఫార్మర్ అవార్డును డా॥ ఆర్.సి.అగర్వాల్ డి.డి.జి ఐ.సి.ఐ.ఆర్, న్యూ ఢిల్లీ, డా॥ ఎ.పద్మరాజు, మాజీ వైస్ ఛాన్సలర్, డా॥ సి.హెచ్.శ్రీనివాస రావు, నారమ్ డైరెక్టర్ ఆధ్వర్యంలో అందుకున్న శుభ సందర్భంగా సుగుణ చిరుధాన్యాల స్వగృహ ఫుడ్స్-కల్మల్ చెర్వు టీం సభ్యులందరికీ (ఎమ్.కల్యాణి, బి.మమత, ఆర్.విజయమ్మ, పి.మమత)లకు కృషి విజ్ఞాన్ కేంద్రం తరుపున సీనియర్ హెడ్, ఇన్చార్జి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డి.నరేష్, గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎన్.సుగంధి వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసారు. అదే విధంగా ఆసక్తి కలిగి ఉన్న మహిళలకు ఇలాంటి శిక్షణలు తీసుకుని స్వయం ఉపాధి అవకాశాలు పొందాలని సూచించారు.



# కోదాడ పై పంజా విసిరిన వాయుగుండం

- భారీ వర్షాలకు జలదిగ్బంధంలో కోదాడ
- కోదాడ నుముంచెత్తిన వరద
- వరదలో చిక్కుకున్న వందలాది ఇండ్లు
- కట్టుబట్టలతో బయటికి వెళ్లిన ప్రజలు
- 20 గంటల పాటు అంధకారంలో కోదాడ
- వరదలో కొట్టుకుపోయిన రెండు కార్లు, రెండు ఆటోలు, రెండు బైకులు
- కారులో ఒకరు, బైక్ పై ఒకరు కొట్టుకుపోయి ఇద్దరు మృతి
- మృతుల్లో ఒకరు ప్రభుత్వ ఉపాధ్యాయుడు
- వరద తగ్గగానే క్రేన్ సహాయంతో వాహనాల తొలగింపు
- మృతదేహాలను పోస్టుమార్టంకు తరలింపు
- వరద ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్ చైర్ పర్సన్
- నేడు పర్యటించనున్న మంత్రి ఉత్తమ్


వరదలో చిక్కుకున్న ప్రజలను జెసిబి సహాయంతో సురక్షిత ప్రాంతానికి తరలిస్తున్న దృశ్యం


కోదాడ పట్టణంలో వరద ప్రాంతాలను పరిశీలిస్తున్న కలెక్టర్, చైర్‌పర్సన్ తదితరులు.


ఇళ్ల మధ్యన అనడం లోతులో ప్రవహిస్తున్న వరద నీరు


వరద ప్రాంతాలను పరిశీలిస్తున్న పిసిసి మెంబర్ లక్ష్మీనారాయణ రెడ్డి


వరదలు పడవలపై వెళ్లి మంచినీళ్లు తెచ్చుకుంటున్న ప్రజలు


వరద నీటిలో కొట్టుకుపోతున్న కారు


ప్రధాన రహదారి పై కాలువలా ప్రవహిస్తున్న వరదనీరు


పట్టణంలోని సెల్లార్లోకి వరద నీరు చేరిన దృశ్యం


ఓ ఇంట్లోకి భారీగా వచ్చిన వరదనీటిలో తేలుతున్న సిలిండర్లు వంట సామాగ్రి


వరదలో బైక్ పై కొట్టుకుపోయి మృతి చెందిన ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు


బాధితులకు అల్పాహారం పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచ్ పారా సీతయ్య

కోదాడ, మేజర్‌న్యూస్ : ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కోదాడ పై పంజా విసిరింది. వాయుగుండంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పాటు శనివారం సాయంత్రం నుండి ఏకధాటిగా 12 గంటల వరకు సుమారు 8 గంటల పాటు కురిసిన భారీ వర్షానికి కోదాడ పట్టణం మొత్తం జలదిగ్బంధనంలో చిక్కుకుంది. కోదాడ పట్టణంలో ఎటు చూసినా వరద ఏరులై పారింది. వాగులు, కుంటలు డ్రైనేజీలు పొంగి సుమారు వందలాది ఇండ్ల లోకి వరద ప్రవేశించింది. కట్టుబట్టలతో అర్ధరాత్రి చిమ్మ చీకట్లో బయటికి వచ్చి ప్రజలు పడ్డ అవస్థలు వర్ణనాతీతం. ఒక ప్రక్క వర్షం ఇంటిని ముంచెత్తుతున్న వరదలు మరోపక్క విద్యుత్ సరఫరా నిలిచిపోయి కారు చీకటి కమ్ముకుంది. ఎటు పోవాలో అర్థం కాక డాబాలపై కి ఎక్కి దిక్కు బిక్కుమంటూ బ్రతికారు. రహదారుల వెంట వరదలు ఏరులై పారుతూ ఉద్ధృతంగా పాయించింది. హుజూర్నగర్ రోడ్డులో వైష్ణవి స్కూల్ పక్కన ఉన్న వాగులో రెండు కార్లు, రెండు ఆటోలు, బైకులు కొట్టుకుపోయాయి. చిమ్మ చీకటి కావడంతో ప్రజల వాటిని కాపాడేందుకు ప్రయత్నించిన లాభం లేకుండా పోయింది. ఫలితంగా తెల్లారి ఉదయం వరద తగ్గగానే భారత్ పబ్లిక్ స్కూల్ సమీపక్కనే ఉన్న వాగు లో కార్లు, బైకులు, ఆటోలు చిక్కుకొని ఉండటం చూసి వస్తాను పోలీసులకు, మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఒక కారులో నాగం రవి అనే వ్యక్తి మృతదేహం లభించింది. అదే వాగులో మరోచోట వెంకటేశ్వర్లు అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతదేహం లభించింది. పోలీసులు మృతదేహాలను తొలగించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వదల కొట్టుకొచ్చిన వాహనాలను క్రేన్ల సహాయంతో బయటకు తీసుకువచ్చారు. అంతకుముందు సహాయక చర్యలను మున్సిపల్ చైర్ పర్సన్ స్వామినేని ప్రమీల పలు వార్డుల కౌన్సిలర్లతో కలిసి పర్యవేక్షించారు. అర్ధరాత్రి వచ్చిన వరద తెల్లారేసరికి చూస్తే భయానక వాతా వరణంగా కనిపించింది. కోదాడ చరిత్రలో ఎప్పుడు జరగని అంతటి ప్రమాదం జరిగింది. రహదారులపై పెద్ద ఎన్ఎస్పి కాల్వాలా ప్రవహిస్తున్న వరద డివైడర్ల పైనుంచి ప్రవహించింది అంటే వరద ప్రభావాన్ని అర్థం చేసుకోవచ్చు. డివైడర్లపై వరద ప్రవహిస్తున్నప్పుడు వాహనాల వెలుతురులకు నయా గార జలపాతాలాగా కనువిందు చేశాయి. 21 వార్డ్ పరిధిలో వరద ప్రవాహాన్ని తగ్గించేందుకు వరద నుండి ప్రజలను రక్షించేందుకు కౌన్సిలర్ కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస యాదవ్, కాంగ్రెస్ నాయకులు సుందరి వెంకటేశ్వర్లు అర్ధరాత్రి వరకు శ్రమించారు.

**కలెక్టర్ పర్యటన**

భారీ వర్షంతో అతలాకుతలమైన కోదాడ పట్టణాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పరిశీలించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను చైర్ పర్సన్ సామినేని ప్రమీల ఆర్డిఓ సూర్యనారాయణ కమిషనర్ రమాదేవిలకు సూచనలు చేశారు. అనంతరం లోతట్టు ప్రాంతాల ప్రజల కోసం సి సి రెడ్డి విద్యాలయంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని పరిశీలించారు. మళ్లీ వర్షం వచ్చే అవకాశం ఉన్నందున ప్రజల అప్రమత్తంగా ఉండాలని అనవసరంగా బయటకు రావద్దని సూచించారు. ఖమ్మం వెళ్లే రహదారిలో రోడ్డుపై ఉద్ధృతంగా ప్రవహిస్తూ ఉండడంతో కోదాడ ఖమ్మం రాకపోకలను డిఎస్పి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిలిపివేశారు.

సూర్య

02-09-2024 సోమవారం

# అధిక వర్షాల దృష్ట్యా గిరిజన బాలుర వసతి గృహంను సందర్శించి ఎంపిడివో

## పి.కరుణాకర్ రావు



అడవిదేవులపల్లి, మేజర్ న్యూస్ : అధిక వర్షాల దృష్ట్యా ఆదివారం ఎంపిడివో పి.కరుణాకర్ రావు అడవిదేవులపల్లి మండల పరిధిలోని గిరిజన బాలుర వసతి గృహంను సందర్శించి గదులను పరిశీలించారు. అలాగే గ్రామ పరిధిలోని కాల్వను పరిశీలించడం జరిగింద. వీరు మాట్లాడుతూ భారీ వర్షాలు దృష్ట్యా మండలంలో అందరూ పంచాయతీ కార్యదర్శులను గ్రామాలలో ఉండి పారిశుద్య పనులు అట్లాగే గ్రామ ప్రజలకు ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకోనుటకు అందుబాటులో ఉన్నారని గ్రామ ప్రజలు కూడి ఇట్టి భారీ వర్షాల దృష్ట్యా అందరూ అప్రమత్తంగా ఉండాలిన తెలియజేశారు. వీరితో ఎండి మోహసీన్ బిన్ అహ్మద్, ఎంపివో, ఎంపిడివో కార్యాలయ సూపరిండెంట్ అమిర్, హాస్టల్ వార్డెన్ వై.ఉమ మహేశ్వర్ సివో తదితరులు ఉన్నారు.

# ప్రధానోపాధ్యాయులు బుచ్చయ్యకు గ్రాండ్‌గా వీడ్కోలు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మర్రిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుచ్చయ్య దంపతులకు ఆ పాఠశాల ఉపాధ్యాయులు పదవి విరమణ వీడ్కోలు పలికారు. మండల కేంద్రంలోని ఎల్ఎంజి గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అంతకుముందు ప్రధానోపాధ్యాయులు బుచ్చయ్య 19000 రూపాయల విలువగల మైక్‌సెట్ పాఠశాలకు ఆయన గుర్తుగా బహుకరించారు. సన్మానించిన వారిలో ఉపాధ్యాయులు మాస బాలరాజు, శ్రీను, నాగేశ్వర్, రామయ్య, వేదవతి, నీలిమ, రేణుక, మృనాలి, నాగేంద్రమ్మ, సుమన, హైమావతి తదితరులు ఉన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు నర్సయ్యగూడెంలో ఆదివారం ముత్యాలమ్మ బోనాల పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో సంప్రదాయంగా డప్పు చప్పుళ్లతో జరుపుకున్నారు. గ్రామ దేవతలైన బొడ్రాయి, ముత్యాలమ్మకు మొక్కులు చెల్లించుకొని బోనాలు,చీరలు సమర్పించారు. గ్రామంలోని ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకలో గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# వరద ప్రాంతాలో పర్యటించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు పిలుపు

## అధికారులకు సెలవులు రద్దు







మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : ఆదివారం మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయంలో భారీ వర్షాలు నేపథ్యంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. నియోజవకర్గంలోని పలు ప్రాంతాలలోని పరిస్థితులపై అధికారులతో మాడ్లాడిన ఎమ్మెల్యే అన్ని శాఖకు అలెర్ట్‌గా ఉండి అవసరమైప సహాయక చర్యలకు సిద్దంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. మ్యాన్‌హోల్, కరెంట్ తీగలు తెగపడే ప్రమాదాల జరగకుండా చూడాలని అధికారులకు సూచనలు చేశారు. ఆర్డీవో కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. పొంగే వాగులు, వంకల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కరెంట్ తీయకూడదని ఆదేశాలు జారీ చేశారు. అనంరతం అధికారులతో కలిసి మిర్యాలగూడ వరద ప్రాంతాలలో పర్యటించారు. 72 గంటల పాటు అధికారులు సెలవులు పెట్టకుండా అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని రామ్‌నగర్, షాబునగర్, తాళ్లగడ్డ గుండా ప్రవహించే ప్రధాన డ్రైనేజి కాలువాలో నీరు అధికమై కాలువ పరిధిలో ఉన్న ఇళ్లలోకి నీరు చేరడం జరిగింది. తక్షణమే వాటిని పూర్తిగా శుభ్రం చేయించి వరదను తగ్గించే ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు.

# భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



## ఎస్ఐ ఉపేంద ర్ యాదవ్

రాజాపేట మేజర్ న్యూస్: మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల మండల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు పాటించాలని ప్రమాదాలకు గురికావద్దని రాజాపేట ఎస్సై ఉపేందర్ యాదవ్ తెలిపారు. ఆదివారం ఆయన సోషల్‌మీడియా ద్వారా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజలకు పలు సూచనలు చేశారు. అవసరమైతే తప్ప ఇల్లు విడిచి రోడ్లపైకి రావొద్దని భారీ వర్షాల కారణంగా పైనుంచి వరద నీరు వాగుల ద్వారా వచ్చే అవకాశం ఉందని, భేగంపేట, పొట్టిమర్రి వాగుల వద్ద వరద ఉధృతి వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రజలు ఇండ్ల వద్దనే ఉండాలని కోరారు. ఇంటి పక్కన రోడ్లపై ఉండే విద్యుత్ స్తంభాలను, వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ స్టార్టర్లను ముట్టకోకూడదని, పాత ఇళ్లలో నివసించరాదని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.

# అకాల వర్షం బాధిత రైతులను ఆదుకోవాలి

## సిపిఐ ధనుంజయ నాయుడు

## 2 లక్షల రుణమాఫీ రైతులందరికి చేయాలి

## సీపీఐ పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం విజ్ఞప్తి



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన రైతుల 2 లక్షల రుణమాఫీని ప్రతి రైతుకు అందించాలని, బ్యాంకర్లు కొర్రీలతో రైతులకు ఇబ్బంది పెట్టే ప్రయాత్నాలు నివారించాలని, రేషన్ కార్డు, పాస్ బుక్కు అకౌంట్ హోల్డ్ తదితర టెక్నికల్ కారణాలతో రైతుకు రుణమాఫీని నిరాకరించడం సరైంది కాదని భారత కమ్యూనిస్టు పార్టీ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుజంయ నాయుడు అన్నారు. ఆదివారం నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి రైతుకు 2 లక్షల రుణం మాఫీ సొమ్ము చేరేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల కురిసన భారీ వర్షాలకు రైతుల పంట పొలాలు తీవ్రంగా నష్టపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందిచాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట రైతు సంఘం మండల అధ్యక్షులు కత్తి శ్రీనివాస రెడ్డి, ప్రధాన కార్యదర్శి కటికోట వెంకన్న ఉన్నారు.

# త్రిపుర రాష్ట్ర వరద బాధితులకు తెలంగాణ రెడ్‌క్రాస్ రాష్ట్ర శాఖ సహకారం

నల్గొండ జిల్లా బ్యూరో




తెలంగాణ రాష్ట్ర గవర్నర్ రెడ్ క్రాస్ సంస్థ అధ్యక్షులు శ్రీ జిష్ణుదేవ్ వర్మ పిలుపు మేరకు వివిధ జిల్లాల రెడ్ క్రాస్ సంస్థల సహకారంతో నిత్యావసర వస్తువులు, బట్టలు, వంట సామాగ్రి, 1000 కుటుంబాలకు సరిపడా సరుకులను ఆదివారం సాయంకాలం రాజ్‌భవన్‌లో గవర్నర్ చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చైర్మన్ శ్రీ అజయ్ మిశ్రా గవర్నర్ సెక్రటరీ వైస్ చైర్మన్ బుర్ర వెంకటేశ్వర్లు, నల్గొండ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి వివిధ జిల్లాల రెడ్ క్రాస్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మనబోయిన నరసయ్య పార్థీవదేహానికి నివాళులర్పించిన గాజుల శ్రీను



దామరచర్ల, మేజర్‌న్యూస్ : దామరచర్ల గ్రామానికి చెందిన యాదవ సంఘం నాయకులు బొమ్మనబోయిన నరసయ్య ఆదివారం నాడు మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీను పార్థీవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, యాదవ సంఘం అధ్యక్షులు పగిడి జీడయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కోకన్వీనర్ ఎండి సద్దాం, మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్డీ ఖాదర్, యూత్ కాంగ్రెస్ నాయకులు గాలి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం పై కెఆర్‌సీపురం వెళ్ళి సాగర్ ఎడమ కాలువ

# గండి పరిశీలించిన ఎస్పీ



నడిగూడేం,మేజర్‌న్యూస్:మండలం లోని కెఆర్‌సీపురం లో సాగర్ ఎడమ కాలువ కు పడిన గండి ని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పరిశీలించారు.ఆయన కాలువ వద్ద కు ద్వి చక్ర వాహానం పై వెళ్ళడం గమన ర్హం.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.ప్రజలు ఎవరు కాలువ వద్ద కు వెళ్ళ వద్దని సూచించారు.

# మత్స్య మోర్చా బీజేపీ కన్వీనర్‌గా రమణ ముదిరాజ్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఆదివారం బీజేపీ రాష్ట కార్యాలయంలో ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు గందమళ్ళ ఆనంద్ గౌడ్ మత్స్య సెల్ రాష్ట్ర కో కన్వీనర్‌గా ఎల్.వి.రమణ ముదిరాజ్‌ను ఎంపిక చేసి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్.వి రమణ ముదిరాజ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, సభ్యత్వ నమోదు కార్యక్రమ జిల్లా అధ్యక్షులు కంచర్ల విద్యాసాగర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రమణ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ పార్టీ బలోపేతంకు కృషి చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మత్స్యకారులు ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు పని చేసీ వారి అభివృద్ధికి పలు సబ్సిడీ పథకాలపై అవగాహన కల్పించి పేద మత్స్యకారులకు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలగందుల సురేష్, శివనేత, అనుముల కిరణ్ దాసరి వెంకన్న, పాముల అశోక్,కిరణ్, రమేష్, శివ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# 1350కోట్లతో నల్గొండను అభివృద్ధి చేశాను

## కంచర్ల భూపాల్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మాజీ మంత్రులు హరీష్ రావుగారు, జగదీష్ రెడ్డి గంగుల కమలాకర్, దేవరకొండ సందర్శనకు వచ్చిన సందర్భంగా అక్కడ వారిని కలిసి తిరిగి వస్తూ కనగల్ మండల కేంద్రంలో స్థానిక పార్టీ నాయకులతో కలిసి మీడియా వారితో పిచ్చాపాటి మాట్లాడారు తాను ఎమ్మెల్యేగా 1350 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరిచెయిస్తే వాటిలో కొన్ని ప్రారంబించాము. సుమారు 90 కోట్లతో రికార్డ్ టైమ్ లో పూర్తి చేసిన ఐటీ హబ్ నిరూపయోగంగా వదిలేసారు.. మర్రిగూడ ఫ్లై ఓవర్, బస్టాండ్ నుండి గొల్లగూడ రోడ్, ఆఫీస్ నుండి కలెక్టరేట్ రోడ్డు పనులు ఆగిపోయినవని. కాలేజీ, మెడికల్ కాలేజ్ పనులు నత్త నడకన నడుస్తున్నవి 93 కోట్ల కళాభారతి పనులు ప్రారంభం కాలేదు... 224 కోట్ల పానగల్ ఉదయసముద్రం సుందరికరణ పనులు పార్కులు, శిల్పారామం,ఐటీ హబ్ నుండి 30ఫీట్ల రోడ్, ఛాయా, పచ్చల, వెంకటేశ్వర దేవాలయాల పునరుద్దరణ పనులు బతుకమ్మ కుంట నక్లేష్ రోడ్...పనులు ఎప్పుడు పూర్తి చేస్తారని.. ప్రశ్నించారు. అదే విదంగా..రైతు రుణ మాఫీ 40% మందికి మాత్రమే అందిందని.. మిగతా రైతులు తమకు మాఫీ అందుతుందో లేదోనని ఆందోళనలో ఉన్నారని సాగర్ ద్వారా నీరు వృధాగా పోతున్న... స్థానిక మంత్రి నిర్లక్ష్యం కారణంగా కాలువలు ద్వారా సాగు నీరందిచక పోవడం తో రైతులు నష్ట పోయారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు... ముఖ్య మంత్రికి సన్నిహితుడనని.. చెప్పుకొనే మంత్రి గారు 3000...4000 కోట్ల రూపాయలనిధులు తెచ్చి నల్లగొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనీ కోరారు. మాజీ ఎంపిటీసీ పాలకూరి సైదులు, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, రావుల శ్రీనివాస రెడ్డి,పేర్ల అశోక్,గ్రామశాఖ అధ్యక్షులు దోమల పల్లి యాదగిరి, మండలి పెద్దులు,యూత్ అధ్యక్షుడు నాగరాజు నక్కల రమేష్, శంకర్ నాద్, కిషన్ రాయల గిరి, బచ్చగొని కిరణ్ నర్సింగ్, మహేష్, మధు, శివశంకర్ తదితరులు వెంట ఉన్నారు.

# ప్రవేటు పార్టీ థియోటర్‌ను ప్రారంభం చేసిన గుమ్మల మోహన్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణంలో రామగిరిలో అక్షయ్, బక్క వెంకటేశం నూతనంగా ఏర్పాటు చేసిన ప్రైవేట్ పార్టీ థియేటర్‌ను ఆదివారం నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్, మహంకాళి భార్గవ్ మీరా, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుబ్బ అశోక్ సుందర్, మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బరూప, మహిళా కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగమణి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలి నాగరాజు, మామిడి కార్తీక్, పాదం అనిల్, కంచర్ల ఆనంద్ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా బుర్రి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి సతీమణి, కౌన్సిలర్ బుర్రి చైతన్య పుట్టినరోజు వేడుకలను ఆదివారం రాత్రి వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు సమక్షంలో కేక్ కట్ చేశారు.

# అద్దెకు భవనం కావలెను

## అరుణ కుమారి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొం డ, సూర్యాపేట జిల్లాలో సాంఘిక సం క్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల నిర్వ హించుటకు గాను సుమారు 640 మందికి సరిపోయేటట్టు అద్దె భవనము కావలెను. సరియాగు నిర్మాణం కలిగి ఉన్న బిల్డింగ్ యజమానులు ఈ కింది నెంబర్ల ను సంప్రదించగలరు. నల్లగొండ డిసిఓ నెంబర్. 799501 0669. సూర్యాపేట డిసిఓ నెంబర్. 7995010665. 8519958494.

# ముత్యాలమ్మ తల్లి కోసం బోనమెత్తిన శ్రీరంగాపురం ప్రజలు




కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగపురంలో ఆదివారం ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున బోనాలను నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా తరలివచ్చి ముత్యాలమ్మ తల్లి దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి, అమ్మవారికి చీరలు, నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి దీవెనలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మొక్కుకున్నారు.

# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

## మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపినందున భారీ వర్షాల నేపథ్యంలో చింతపల్లి మండలంలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ సూచించారు. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నందున అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దు అని తెలిపారు. గ్రామాలలో పాత ఇండ్లు,గుడిసెలు, శిథిలావస్థలో ఉండే నివాసలలో ఉండే ప్రజలు మరింతగా అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని, గ్రామాలలో పెద్దలు తమ పిల్లలను,వాగుల వద్దకి వెళ్లకుండా చూడాలని, వాగులు వంకలలో కూడా నీటి ప్రవాహాలు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో అప్రమతంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోండి, గోరువెచ్చనినీటిని తాగండి, నిల్వ ఉంచిన నీటిని ఉపయోగించకండి అని తెలిపారు. సీజన్ వ్యాధులు సోకకుండా చూసుకోండి. ముఖ్యంగా రైతులు వ్యవసాయ క్షేత్రంలో పనులకు వెళ్ళినప్పుడు విష సర్పాలు తో జాగ్రత్త వుండాలని, కాలనీలలో కరెంటు స్తంభాలను తాకవద్దు అని తెలిపారు. అదేవిధంగా మాజీ జెడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూ షణం, చింతపల్లి ఎస్సై బి.యాదయ్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

# పత్తి పంటలో అధిక వర్షాల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు

## వ్యవసాయ శాఖ జిల్లా అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : పత్తి పంటలో అధిక వర్షాల నేపథ్యంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ రైతులకు సూచించారు. కురుమేడు గ్రామంలోని పత్తి పంటలను సందర్శించారు. రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కురుమేడు ఏఈఓ. నరసింహ, రైతులు నాదిరి. ఆంజనేయులు, లక్ష్మయ్య, వెంకటయ్య, కృష్ణయ్య, శ్రీను, పడకంటి మదార్, రైతులు తదితరులు ఉన్నారు.



# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## మునుగోడు ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు



మునుగోడు, మేజర్‌న్యూస్ : వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని మునుగోడు ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు మండల ప్రజలను కోరారు. ఆదివారం ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న పట్ల ఆయన మునుగోడు ప్రజలకు సూచనలు చేశారు. విద్యుత్ స్తంభాలు, కరెంటు తీగలు మ్యాన్ హెూల్స్ వంటి వాటిపై జాగ్రత్తగా ఉండాలని కోరారు. గణేష్ మండప నిర్వాహకులు మండపం ఏర్పాట్లు చేస్తున్నప్పుడు విద్యుత్ వైర్లు మరియు నిర్మిస్తున్న కర్రల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.అవసరమైతేనే తప్ప బయటకు వెళ్ళరాదని తెలిపారు. నీటి లోతు ఎక్కువగా ఉండే ప్రదేశాలలోకి ఎట్టి పరిస్థితుల్లో చిన్న పిల్లలు గాని, ఈత రాని వారు గాని వెళ్ళరాదన్నారు. హైవే, టౌన్‌లో వాహనములు నడిపే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకొనగలరని పేర్కొన్నారు. ఏదైనా సంఘటన లేదా ప్రమాదం జరిగిన వెంటనే 100కి గాని మునుగోడు పోలీసు స్టేషన్‌కి గాని తెలియజేయగలరు కోరారు.

# అనాథ పిల్లలను ఆసరాగా నిలిచి మానవత్వం చాటుకున్న రావుల రమేష్



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్మకన్నె గ్రామానికి చెందిన కొంక రమేష్ ఇటీవలి అకాల మరణం చెందారు. దీంతో ఆయన కుమారుడు, కుమార్తె అనాధలైనారు. విషయం తెలుసుకున్న గట్టుప్పల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రావుల రమేష్ ఆదివారం చిన్నపిల్లలు ఇద్దరికీ ఆసరాగా తన వంతు సహాయంగా చిన్నారులకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వం చాటుకున్నారు. అలాగే వెల్మకన్నె గ్రామస్తుడైన చిక్కుల హరీష్ చిన్నారుల పరిస్థితినీ దృష్టిలో ఉంచుకొని ఒక క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు. ఇకముందు గ్రామంలో ఎవరైనా ఆపదలో ఉంటే మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో తన వంతు సహాయం చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల శ్రీరాములు, చిక్కుల హరీష్, చిక్కుల లింగయ్య, రేవల్లి నవీన్, కొంక మహేష్ తది తరులు పాల్గొన్నారు.

# ఘనంగా మడేలయ్యా బోనాలు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామంలో రజకులు మడేలయ్య బోనాలు నిర్వహించారు. మడేలయ్యకు బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గోడకొండ్ల గ్రామంలో ఊరేగింపు చేసుకుంటూ రిజర్వాయర్ ఎదురుగా ఉన్న మడేలయ్య గుడికి వెళ్లారు. నరేష్ ,మధు ,సోమయ్య, కృష్ణయ్య, రజక కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.



# భారీ వర్షాల దృష్ట్యా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమీరెడ్డి జితేందర్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : భారీ వర్షాల దృష్ట్యా మునుగోడు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమీరెడ్డి జితేందర్ రెడ్డి కోరారు. ఆదివారం ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజులపాటు మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం అనే వాతావరణ శాఖ అధికారులు తెలిపిరన్నారు.మునుగోడు ప్రజలు రాబోయే మూడు రోజులు తగిన జాగ్రత్తలు పాటించే సురక్షితంగా ఉండాలని కోరారు.పాత ఇండ్లలో ఉండేవారు, కరెంటు స్తంభాలను, తడిసిన స్విచ్ బోర్డులను ఉపయోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి కాబట్టి ఇబ్బందికరంగా ఉన్న రోడ్లలో ప్రయాణం చేయకుండా, ప్రధాన దారుల్లో వెళ్ళాలని సూచించారు. అత్యవసరం ఉంటే తప్ప ప్రజలు బయటకి రావద్దని విజ్ఞప్తి చేశారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

## జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి

## కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఇఓ




మునుగోడు, మేజర్‌న్యూస్ : మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి అని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి కెజిబివి ఉపాధ్యాయులకు సూచించారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా పాఠశాలను పరిశీలించినారు.అనంతరం విద్యార్థుల యొక్క యోగ క్షేమాలను అడిగి తెలుస్కున్నారు. విద్యార్థులకు భోజనాన్ని అందిస్తున్నటువంటి వంటశాలను, కూరగాయలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట పాఠశాల ఇన్చార్జి ప్రత్యేకాధికారి ఏం.వసంత, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

# భారీగా కురిసిన వర్షం

## పొంగి పొరలిన చెరువులు, వాగులు, వంకలు

## రైతులకు తప్పని తిప్పలు

## పర్యవేక్షణలో అధికారులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండలంలోని చెరువులు కుంటలు వాగులు పొంగి పొర్లాయి. భారీగా కురిసిన వర్షానికి చెరువుల కట్టలు తెగి నీరు గ్రామంలోని ఇండ్లలోనికి చేరడంతో ప్రజలు ఇబ్బందులకు గురి అయ్యారు. భారీగా వీచిన ఈదురు గాలులకు చెట్లు నేలకొరిగి విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో విద్యుత్ తీగలు తెగిపోయి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. వర్షం భారీగా కురిసిన నేపథ్యంలో మండలంలోని ఆయా గ్రామాల నుండి మండల కేంద్రానికి వచ్చేటువంటి రాకపోకలు ఎక్కడికక్కడే స్తంభించి ప్రజల రవాణాకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న ఈ తరుణంలో రాకపోకలు బంద్ కావడంతో గ్రామాలలోని ప్రజలు ఆరోగ్య విషయంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలం నుండి గ్రామాలకు, గ్రామాల నుండి మండల కేంద్రానికే కాక సూర్యాపేట దంతాలపల్లి, సూర్యాపేట మహబూబాబాద్ జిల్లాలకు వెళ్లే రవాణా సౌకర్యాలు సైతం స్తంభించిపోయి ప్రయాణికులకు ఇబ్బందులు కలగజేశాయి. మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో చెరువు కట్ట తెగి నీరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోకి , గ్రామంలోని ఇండ్లలోనికి చేరింది. రైతులు ఇటీవలే పండించిన పెసర పంటను తీసుకొని వచ్చి ఇంట్లో పోశారు వర్షపు నీరు ఇంటిలోనికి చేరి పెసర పంట మొత్తం కొట్టుకపోవడంతో రైతులు భారీగా నష్టపోయారు. కాగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి సునీత, ఎస్సై మహేంద్రనాథ్ లు ఆయా గ్రామాలను పర్యవేక్షించారు.అవసరమున్న చోట చెరువుకు గండి కొట్టించి గ్రామాలలోనికి నేరు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించడంతోపాటు గ్రామపంచాయతీ అధికారులను, గ్రామ సిబ్బందిని అలర్ట్ గా ఉండే విధంగా ఆదేశాలు జారీ చేసినట్లు వారు తెలిపారు.

# భారీ వర్షాలకు కూలిన ఇల్లులు

## సహాయం కోసం ఎదురుచూపులు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామానికి పటాన్ గౌశాభి, అనంతారం గ్రామానికి చెందిన మామిడి వెంకటేశ్వర్లు ఇల్లులు పాత గోడలు కావడంతో వర్షం నీటికి నానడంతో శనివారం రాత్రి కూలిపోయాయి. దాంతో మామిడి వెంకటేశ్వర్లు భార్య ఇద్దరు పిల్లలతో వర్షంలో రోడ్డున పడ్డారు. కూలిన గోడలు కుటుంబ సభ్యులు ఎవరి మీద పడకపోవడంతో ప్రమాదం తప్పిందని, కాని ఇంటిలోని సామను పూర్తిగా పనికి రాకుండా పోయిందని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఇకనైనా ఇల్లులు కట్టుకునే వారికి ఆర్థిక సహాయం అందించి నూతన గృహాలు మంజురయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అయితే కూలిన ఇండ్లను ఇంచార్జి తహసిల్దార్ లాలునాయక్ ఆదేశాల మేరకు ఆర్ఐ రంజిత్ రెడ్డి పరిశీలించి పంచనామా నిర్వహించారు. ప్రభుత్వం నుండి బాధితులకు సహాయం అందేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నీట మునిగిన కుటుంబాలను పరామర్శించిన మండల అధ్యక్షులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో భారీ వర్షాల కారణంగా నీట మునిగిన ఇండ్ల కుటుంబాలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఇండ్లు నీటిలో మునిగిపోవడంతో పాటు ఇటీవలే చేతికి వచ్చిన పెసర పంటను తెచ్చి ఇండ్లలో పోయగా ఆ పంటలు నీట మునిగి పోవడంతో బాధపడుతున్న రైతులను కలిసి ఓదార్చి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మెంచు చక్రయ్య, దరి పెల్లి వీరన్న, అనంతల శ్రీను, గుణగంటి వెంకన్న, ఇరుగు కిరణ్ కుమార్, కాస శంకర్, సైదులు, నగేష్, రమేష్, సోమయ్య,రవి, మహేందర్, వెంకన్న, మధు, లింగమల్లు, మల్లయ్య, హరీష్, సుధాకర్, మండల నాయకులు జటంగి గణేష్ యాదవ్, మేడిపల్లి అశోక్, బద్దం ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థికి చేయూతనిచ్చిన తడక రమేష్



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఆదివారం రాంనగర్ కాలనీకి చెందిన నిరుపేద చేనేత కార్మికుడు బేతి మధు కుమారుడైన ఎంబిబిఎస్ మూడో సంవత్సరం సంవత్సరం చదువుతున్న బేతి జగదీష్‌కి చదువు కోసం సంవత్సరం ఫీజు రూ.30 వేలను టిఆర్ ఫౌండేషన్ చైర్మన్, పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ విద్యార్థికి అందించి చేయూతనిచ్చారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ యువసేన అధ్యక్షుడు వల్లందాస్ ప్రవీణ్ కుమార్, చేనేత నాయకులు చింతకింది దామోదర్, కడవేరు హనుమంతు, భోగ నరసింహ, కొండ శివ, పుండరీకం, గంజి గోపాల్, ఆటిపాముల ధర్మేందర్, బడుగు మనోహర్, శ్రీకాంత్, సత్యనారాయణ ఉన్నారు.

# మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - ఎంపిడిఓ జంజనాల వెంకటేశ్వర్లు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఓ జంజనాల వెంకటేశ్వర్లు అన్నారు. భారీ వర్షాలు నేపథ్యంలో ఇంచార్జి ఎమ్మార్వో ధరావత్ లాలునాయక్, ఎస్ఐ పెరిక రవీందర్‌తో కలిసి మండలంలోని అన్నారం, దోసపహాడ్, అనంతారం, అనాజిపురం గ్రామాలను పరిశీలించి వర్ష బీభత్సాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా రోడ్డుకి అడ్డంగా ఉన్న చెట్లను తొలగించారు. దోసపహాడ్ గ్రామంలోని నాగార్జున సాగర్, మూసి కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సోమయ్య, వేణు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అకాల వర్షాల కారణంగా నష్ట పోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

## - సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : బంగాళ ఖాతంలో ఏర్పడిన వాయు గుండం కారణంగా తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నష్ట పోయిన ప్రజలను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని భక్తాలపురం గ్రామంలో వర్దలకు నష్టపోయిన పొలాలను ఆదివారం స్థానిక పార్టీ నాయకులు, రైతులతో కలిసి అయన పరిశీలించి మాట్లాడుతూ ఇప్పటికే నాట్లు వేసిన చెరువు కింది భూముల పంటలు పూర్తిగా మునిగిపోయాయని దీంతో పేద రైతులు తీవ్రంగా నష్టోతున్నారని అయన అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే మండలంలో పలుగ్రామాల అంతర్గత రోడ్లు వర్షం తాకిడికి కొట్టుకు పోయాయని, రాకపోకలకు అంతరాయం ఏర్పడిం దని భక్తాలపురం గ్రామం నుండి తిరుమలగిరి వెళ్ళే మార్గంలో డొలకలకుంట రోడ్డు దగ్గర బిడ్జి నిర్మాణం, తిరుమలగిరి దగ్గర రోడ్డు డ్యాం నిర్మించాలని రంగయ్యగూడెం చెరువు అలుగు నుండీ వరద ఉధృతి రాక పోకలకు ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగస్తులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారని నెమ్మాది అవేదన వ్యక్తం చేశారు. వరదలకు కొట్టుక పోయిన పొలాలకు ఎకరానికి 25వేలు రూపాయలు, కూలిపోయిన ఇండ్లకు 10 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, తిరుమలగిరి నుండి నూర్జహాన్ పేట వరకు బీటి రోడ్డు వేసి 15 సవంత్సరాలు కావస్తున్నదని దీంతో రోడ్డు మొత్తము గుంటలమయమైందని ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే రోడ్డు వెడల్పు చేసి అదనంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నెమ్మాది అడివయ్య, వీరయ్య గోపాలదాస్ శ్రీరాములు, పసుపులేటి రమేష్, ఇరుగు రమేష్, గోపాల్ దాస్ వెంకన్న, నెమ్మాది గోపాల్, సైదులు, ఇరుగు జానయ్య, కిరణ్, బోడయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కోమ్మాయిగుండంలో ముత్యాలమ్మ తల్లికి బోనాలు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : శ్రావణమాసం బోనాల పండుగ సందర్భంగా మండలంలోని కొమ్మయిగూడెం గ్రామంలో గ్రామప్రజలు ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఈకార్యక్రమంలో గడ్డి అన్నారం మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వీరామళ్ళ రామనర్సింహ్మా గౌడ్, ఎర్ర వెంకటేష్ గౌడ్,ఎర్ర రమేష్ గౌడ్, కూనూరు కృష్ణ గౌడ్,ఎర్ర శేఖర్ గౌడ్, బోయపల్లి గణేష్ గౌడ్,కల్లూరి లింగస్వామి గౌడ్,బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర శ్రీశైలం,మెటే నరేష్, తిరుపాల ఐలయ్య,కోపాలు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# నాగార్జునసాగర్ ఎడమ కాలువకు గండి

## సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం

## రామచంద్రపురం వద్ద పడ్డ గండి

## రెండవది మరో కిలోమీటర్ దూరంలోనే

## రంగుల బ్రిడ్జి వద్ద గండి

## రామచంద్రపురం చుట్టుముట్టిన వరద

## నేడు మంత్రి ఉత్తమ్ గండి ప్రాంతాల పరిశీలన



కాగిత రామచంద్రపురం వద్ద ఎడమ కాలువకు పడ్డ గండి నుండి వృధాగా నీరు పోతున్న దృశ్యం

కోదాడ, మేజర్‌న్యూస్ : ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం ప్రభావంతో సూర్యాపేట జిల్లాలో భారీగా పడుతున్న వర్షాల నేపథ్యంలో ఇప్పటికే నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా నిండుగా వస్తున్న నీటి ప్రవాహం తోడు వరద నీరు కలవడంతో శనివారంసూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం వద్ద ఎడమ కాలువకుభారీ గండి పడింది. ఆ గండికి మరో కిలోమీటర్ దూరంలోనే రంగుల బ్రిడ్జి వద్ద మరో గండి పడింది. దీంతో రామచంద్రాపురం గ్రామాన్ని వరద నీరు చుట్టుముట్టింది. గ్రామస్తులంతా భయాందోళనతో ఉన్నారు. గండిపడటంతో చాలా వరకు పంట పొలాలు మునిగిపోయాయి. ఎన్ఎస్‌పి అధికారులు ప్రమాద స్థలానికి వెళ్లి పర్యవేక్షిస్తున్నారు. కాగా గండిపడ్డ ప్రదేశాలను నేడు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పరిశీలించనున్నారు.

# భారీ వర్షాలు, వరదలతో వనికి పోయిన పల్లెలు

## నిండిన చెరువులు వాగులు

## అనేక గ్రామాలలో నీట మునిగిన ఇండ్లు

## పలు చెరువులకు తెగిన కట్టలు

## విజయవాడ హైదరాబాదుకు వాహనాలు నిలిపివేత

## సరిహద్దులో రహదారిపై భారీగా వరద ప్రవాహం

కోదాడ, మేజర్‌న్యూస్ : తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా పల్లెలు ఒలికి పోతున్నాయి. ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఒక్కరోజు కురిసిన భారీ వర్షానికి కుంటలు వాగులు పొంగిపొర్లుతున్నాయి. శనివారం రాత్రి మొత్తం కురిసిన వర్షం కి ఆదివారం వరద ప్రవాహం తో జనజీవనం అస్తవ్యస్తమైంది. పల్లెలకు రాకపోకలు బందయ్యాయి. అనేక చోట్ల పంట పొలాలపై వరద పడింది. చిలుకూరు మండలంలో భారీగా కురిసిన వర్షాలకు కు గండిపడి వృధాగా నీరు పోతుంది. అనంతగిరి మండలం రాయల సింగారం చెరువు ఉదృతంగా అలుగు పోస్తుంది. రెండు రోజుల క్రితం వరకు కూడా నీళ్లు లేక వెలవెలగా ఉన్న కోదాడ పెద్ద చెరువు ఒక రోజులోనే నిండి అలుగు పోస్తుంది. నీతో కోదాడ అనంతగిరి రాకపోకలకు కొంత అంతరాయం ఏర్పడింది. ఇదిలా ఉండగా పై నుండి వస్తున్న వరదతో.చీమిరాల వాగు ఉద్ధృతంగా వస్తున్న తెలంగాణ సరిహద్దు వద్ద ఎన్ హెచ్ 65 రహదారిపై నాలుగు అడుగుల మేర వరద ప్రవహిస్తుంది. అదేవిధంగా సరిహద్దు అవతల ఆంధ్ర ప్రాంతంలోనూ అదే పరిస్థితి ఉండటంతో విజయవాడ హైదరాబాద్ కు రాకపోకలను డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామీణ పోలీసులునిలిపివేశారు. రాత్రి వరకు వరద తగ్గితే వాహనాలకు అనుమతి ఇస్తామని తెలిపారు. ఇదిలా ఉండగా సరిహద్దు లో వరద జిల్లా ఎస్పీ పరిశీలించారు. అంతకుముందు నడిగూడెం మండలంలోనూ ఎస్పీ వరద ప్రాంతాలను పరిశీలించారు.

### భారీ వర్షాల కారణంగా ప్రజలు, అన్ని

# మండలాల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### – నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్



హాలియా, మేజర్‌న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు మూడు రోజుల నుండి ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని, తడిసిన కరెంటు స్థంబాలకు దూరంగా ఉండాలని, పంట పొలాల్లో రైతులు విద్యుత్ పట్ల జాగ్రత్తగా ఉండాలని రానున్న రెండు రోజుల్లో చెరువులు, కుంటలు నిండే అవకాశం ఉన్నందున ఇరి గేషన్ రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అలాగే అన్ని మం డలాల ఎమ్మార్వో, ఎంపీడీవోలు, ఎలక్ట్రిసిటీ ఏఇఇ లు, ఆర్ అండ్ బి అధికారులు, గ్రామ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, అంద రూ అందుబాటులో ఉంటూ అప్ర మత్తంగా ఉండాలని, తమ దృష్టికి వచ్చిన సమస్యల పై వెంటనే స్పందించాలని, ఎమ్మెల్యే జయవీర్ ఆదేశించారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి

### నల్గొండ డిఎస్పీ కొలను శివరాం రెడ్డి

**నల్గొండ జిల్లా బ్యూరో**






రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ ఆదేశానుసారం నల్గొండ డిఎస్పీ శివరాం రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో పట్టణ శాంతి సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించడం జరిగింది. గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించు కోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం ముందస్తు పటిష్ట భద్రతా చర్యలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మండల నిర్వాహకులు అన్ని శాఖల అనుమతులు తీసుకోవాలని కోరారు.

***గణేష్ మండల నిర్వాహకులు పాటించవలసిన నిబంధనలు***

మండల ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి.

మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమితితోనే కనెక్షన్ తీసుకోవాలి

షార్ట్ సర్క్యూట్ జరగకుండా మంచి నాణ్యత గల వైరు ఉపయోగించాలి

మండపాల కమిటి వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి

మండపాలను ట్రాఫిక్‌కి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలి

అధిక శబ్ద కాలుష్యం చేసే స్పీకర్లను ఏర్పాటు చేయరాదు.

మండపాల వద్ద రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి

ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో నాణ్యత గల షెడ్‌ఏర్పాటు చేయాలి

మండపంలో 24 గ ంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలి

మండపాలకు వచ్చే భక్తుల సందర్శన దృష్టిలో ఉంచుకొని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి

మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటంపై పూర్తిగా నిషేదం

విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీస్ అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు.

మండపాల్లో అనుమానస్పద బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100కి గాని స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి

సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూదన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, టూటౌన్ సిఐ డేనియల్ ట్రాఫిక్ సిఐ క్రాంతి కుమార్ ఎస్ఐలు సందీప్‌శంకర్, సురేష్, మానస, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ , పీస్ కమిటీ సెక్రటరీ, గోలి మధుసూధన్ రెడ్డి, గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కర్నాటి విజయ్ కుమార్, గుమ్మల మోహన్ రెడ్డి, నూకల నరసింహారెడ్డి, నాగం వ ర్షిత్ రెడ్డి, కలీం, డా. ఖాన్, కౌన్సిలర్లు ఖయ్యూంభేగ్, సమద్ ఇంతియాజ్, అభిమన్యు శ్రీను, వేణుగోపాల్‌రెడ్డి, జమాల్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



### ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, మేజర్‌న్యూస్ ః రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని తడిసిన కరెంటు స్తంభాలకు దూరంగా ఉండాలని, పంట పొలాల్లో రైతులు విద్యుత్ పట్ల జాగ్రత్తగా ఉండాలని, రానున్న రెండు రోజుల్లో చెరువులు, కుంటలు నిండే అవకాశం ఉన్నందున ఇరిగేషన్, రెవిన్యూ అధికారులు అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే బాలునాయక్ ఆదేశించారు.

# ప్రభుత్వం అత్యవసర సేవలను అందించాలి

### బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు



దేవరకొండ, మేజర్‌న్యూస్ ః దేవరకొండ నియోజకవర్గంలో పర్యటించిన బిఆర్ఎస్ మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి దేవరకొండ మండలం కొండ భీమనపల్లి పరిధిలో ఉన్న ప్రభుత్వ బీసీ బాలుర గురుకుల పాఠశాలలో చదువుతున్న గత నెల 26వ తేదిన 13 మంది విద్యార్థులను ఎలుకల దాడిలో గాయపడిన విద్యార్థులను బిఆర్ఎస్‌బృందం పరమార్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం దేవరకొండ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించి రాష్ట్రంలో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అత్యవసర సేవలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎడతెరిపి లేఉండా కురుస్తున్న వర్షాలకు జిహెచ్‌ఎంసి, మున్సిపాలిటి, గ్రామాలలో, పాత ఇండ్లలో నివసిస్తున్న ప్రజలను గుర్తించి వాళ్లను సురక్షిత క్యాంపులకు తరలించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా నిండిన చెరువులు కుంటలు తెగకుండా ఇరిగేషన్ ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అధికారుల సెలవులను రద్దుచేసి 24 గంటలు అప్రమత్తంగా ఉండేలా ప్రభుత్వం చూడాలన్నారు. వరదల్లో చిక్కుకున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా హెలికాప్టర్లను అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు రవీంద్ర కుమార్, భాస్కరరావు, గాదరి కిషోర్, కంచర్ల భూపాల్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పారుపల్లి వాగును పరిశీలించిన బీసీ నేత జూకంటి ప్రవీణ్

### ప్రమాదకరంగా ఉన్న లోలెవల్ వంతెనలను హైలెవల్ వంతెనలుగా నిర్మించాలి



రాజాపేట మేజర్ న్యూస్ః రాజాపేట మండలంలో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల పరిధిలోని పారుపల్లి వాగులో నీటి ప్రవాహం పెరగడంతో ఆదివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో స్థానిక రైతులతో కలిసి వాగును సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల నీటి ప్రవాహం పెరిగి వాగుపై తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మరమ్మత్తులు తొలగిపోయే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఈ వాగుపై 12 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపడతామని గత ప్రభుత్వం శిలాఫలకం, వేసి రెండు సంవత్సరాలు గడుస్తున్నా బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టకపోవడం మూలంగా రైతాంగం, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వమన్నా వేగవంతంగా బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వాగును సందర్శించిన వారిలో బిసి యువజన సంఘం నేత కడారు విజయ్ కుమార్, స్థానిక రైతులు జూకంటి సిద్దులు, నరసయ్య, మల్లయ్య, పుల్లయ్య, గోపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వంట చేసేందుకు దరఖాస్తుల స్వీకరణ

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలల్లో వంట చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి ఎం. నాగయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసిక్తి గల అభ్యర్థులు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి. ఎక్కువ మందికి వంట చేసే అనుభవం కలిగి ఉండాలన్నారు. మంగళవారం సాయంత్రం వరకు పాఠశాల ఎస్‌వో(ప్రత్యేక అధికారి)కి దరఖాస్తు, రెండు ఫోటోలు, విద్యారహత, సర్టిఫికేట్, ఆధార్‌కార్డుతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# కెఆర్‌సీపురం వద్ద సాగర్ ఎడమ కాలువకు గండి

### గ్రామం పైకి ఉద్మృతంగా వస్తున్న నీరు

### మండలం లో పలు గ్రామాల్లో కాలనీ ల్లోకి చేరిన వరద నీరు

### కాలువకు పడ్డ గండి పరిశీలనకు మంత్రి ఉత్తమ్ నేడు రాక

నడిగూడేం,మేజర్‌న్యూస్:మండల పరిధి లోని కాగిత రామ చంద్రాపురం లో సాగర్ ఎడమ కాలువ కు గండి పడి వరద నీరు గ్రామాల్లో కి చేరుంతుంది.దీంతో స్థానికులు తీవ్ర భయాంధోళనలు వ్యక్తం చేస్తున్నారు.గత రెండు రోజులు గా కురుస్తున్న వర్షాల కారణంగా నీటి ఉద్మృతి పెరిగి నీటి ఒరవడి కి కాలువ కట్ట కు గండి పడింది.కాగామండలం లో గత రెండు రోజులు నుండి కురుస్తున్న వర్షాల కారణంగా పలు కాలనీ లు వరద నీళ్ళ లో చిక్కున్నాయి.నడిగూడేం మండల కేంద్రం లో ఎస్సీ కాలనీ లో వరద నీరు చేరి ప్రజలకు ఇబ్బంది కరంగా మారింది.కాగా నేడు సోమవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గండి పడ్డ కాలువ ను సందర్శించడానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు